క్లుప్తంగా

నీలమణిదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

పాతపట్నం: పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారి ఆలయ ఆవరణలో హోమాలు, నీరాజన మంత్ర పుష్పాలతో పూజలు నిర్వహించారు. 48వ వార్షిక మహోత్సవాల్లో భాగంగా నాల్గో రోజు మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖడ్గ నామాలతో కుంకుమార్చనలు నిర్వహించామని ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు తెలిపారు. భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

300 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు చైతన్య

ఆమదాలవలస రూరల్: మండలంలో పొన్నాంపేట గ్రామంలో మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. 300 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు వైద్యుడు చైతన్య తెలిపారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని సూచించారు. వేడి ఆహార పదార్థాలు, సురక్షితమైన తాగునీటిని నిత్యం తీసుకుని ఆరోగ్య సూత్రాలు పాటించాలని తెలియజేశారు. సర్పంచ్ చల్లా ఉష, వైద్యులు కోటేశ్వరరావు, ఆస్పత్రి సిబ్బంది మూర్తి, నీలవేణి, పార్వతి పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

హిరమండలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర సమయంలో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయమై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ కార్యాచరణ ప్రారంభించారు. ఈ మేరకు చొర్లంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు బుధవారం ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. జీఓ నంబర్ 27 సవరణ చేయడానికి ప్రభుత్వం స్పందిస్తూ స్పష్టం చేసినందుకు వైద్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.

సామాజిక భవనం ప్రారంభం



రెల్లి సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: మండల కేంద్రంలోని గాంధీనగర్(రెల్లివీధి)లో ఉన్న రెల్లి కులస్తుల సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం పునఃప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.2 లక్షలతో సామాజిక భవనానికి మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రెల్లి కులస్థులను గుర్తించిందని, అర్హులైనవారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, వైస్ ఎంపీపీ ఎస్.ప్రదీప్, రెడ్డి రామారావు, మండల సచివాలయ కన్వీనర్ వై.సూర్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు జి.సూర్యం, నేతాజీ, జోగారావు, సుధాకర్, ఎస్.కృష్ణారావు, రవి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌పై అవగాహన

హిరమండలం: సోషల్ ఆడిట్‌పై అవగాహన అవసరమని ఎంఈఓ కె.రాంబాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల నిర్వహణకు ప్రభుత్వం అందిస్తున్న నిధులు, వివిధ రకాల పథకాల ఆపరేటింగ్‌లో ఆయా పాఠశాలలకు సంబంధించిన ప్రధాన వ్యక్తులు అందరినీ భాగస్వామ్యం చేస్తూ జవాబుదారీ విధానం కోసమే ప్రభుత్వం ఈ సోషల్ ఆడిట్‌ను నిర్వహిస్తుందన్నారు. సోషల్ ఆడిట్‌లో గణన జరిగే అంశాలపై వివరాలు అందజేయాలన్నారు. రిసోర్స్ పర్సన్ అప్పలస్వామి సోషల్ ఆడిట్‌పై శిక్షణ ఇచ్చారు. ఉన్నత పాఠశాల హెచ్‌ఎం యు.ఎస్.ఎన్.మూర్తి, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

సకాలంలో సాగునీరు అందించాలి

బూర్జ: మండలంలోని నాగావళి ఓపెన్ హెడ్ చానల్, ఓని గెడ్డ ఆయకట్టుకు సకాలంలో సాగునీరు అందించేందుకు కృషి చేయాలని రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. స్పీకర్ తమ్మినేని సీతారాం సాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేసి మండల రైతులను ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల వ్యవసాయ భూములు ఎడారిగా మారాయన్నారు. రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.



నరసన్నపేట: ఉర్లాంలో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది



సారవకోట: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న సారవకోట పీహెచ్‌సీ సిబ్బంది



సరుబుజ్జిలి: సరుబుజ్జిలిలో ర్యాలీ చేస్తున్న పీహెచ్‌సీ వైద్య సిబ్బంది



పాతపట్నం: బైదలాపురం పీహెచ్‌సీలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

దోమల నివారణతోనే మలేరియా కట్టడి



జలుమూరు: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న జలుమూరు పీహెచ్‌సీ మెడికల్ అధికారులు శ్రీకాంత్, వంశీకృష్ణ, వైద్య సిబ్బంది

ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని పాతపట్నం, ఆమదాలవలస, నరసన్నపేట నియోజకవర్గాల్లో మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రులు, పీహెచ్‌సీల సిబ్బంది ర్యాలీలు నిర్వహించారు. చిన్న ప్రాణులు–పెద్ద ప్రమాదాలు, మన ఆరోగ్యం–మన చేతుల్లోనే, దోమతెరలు వాడండి– మలేరియాను నివారించండి అని నినాదాలు చేశారు. అనంతరం ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించి, మలేరియా మహమ్మారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వణుకుతో కూడిన జ్వరం, దగ్గు, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే మలేరియాగా పరిగణించి, చికిత్స తీసుకోవాలని సూచించారు.

–సాక్షి నెట్‌వర్క్



పోలాకి: పోలాకి పీహెచ్‌సీలో సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య విస్తరణాధికారి నల్లి రవికుమార్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- గడపగడపకు మన ప్రభుత్వంలో స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని వాటిని కూడా అమలు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కొరపాం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అంటే ప్రజలకు ధీమా అని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు అమలు చేస్తున్న పథకాలే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి శ్రీరామరక్ష అన్నారు. ప్రతీ ఇంట్లోనూ ప్రభుత్వం నుంచి అందుతున్న వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందినవారు ఉన్నారన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని చెప్పారు. అర్హత ఉండి పథకాలు రాని కుటుంబాలు ఉంటే వాటిపై ఆరా తీసి అక్కడిక్కడే పరిష్కరిస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ద్వారా కోటి కుటుంబాలు మద్దతు తెలియజేయడం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ఉన్న నమ్మకమని వివరించారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు చేపాన కృష్ణ, చేపాన జనార్దనరావు, నక్క కన్నబాబు, మెట్ట ఆనందరావు, మెట్ట శారద, తాండ్ర ధనుంజయరావు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఏఓ మెట్ట మోహన్‌రావు, ఎలక్ట్రికల్ ఏఈ బి.రవికుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లే కీలకం



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, సర్పంచ్‌లు

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచ్‌లే కీలకమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకుని మండలంలో ఎంపిక చేసిన ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అవార్డులు అందించి సత్కరించారు.

మండలంలోని గురండి, పొనుటూరు, పారాపురం, ఓంద్రుజోల, గూనభద్ర, గూనభద్ర ఆర్‌ఆర్ కాలనీలు ఉత్తమ పంచాయతీలుగా ఎంపికయ్యాయన్నారు. గురండి ప్రభుత్వం నిర్దేశించిన తొమ్మిది అంశాల్లో ఉత్తమ పంచాయతీగా నిలిచిందన్నారు. సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు గ్రామాల్లో సక్రమంగా అమలు చేయాలన్నారు. సీఎం జగన్ చిత్రపటానికి ఎమ్మెల్యే, సర్పంచ్‌లు క్షీరాభిషేకం చేశారు. వైస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, జెడ్పీటీసీ కామక భాగ్యవతి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, అవార్డులు అందుకున్న సర్పంచ్‌లు బోర సింహాద్రి నాయుడు, కుంచాల రత్నాలు, పెదకోట సాదుబాబు, ఎద్దు చామంతిమ్మ, కల్లపల్లి వాణి, గంధవరపు ఈశ్వరి, పార్టీ బూర్లె శ్రీనివాసరావు, గండివలస ఆనందరావు, పంకజదాస్, కామక త్రినాథరావు, రాడ రాజు, ఎంపీడీఓ ఎం.పావని, తహసీల్దార్ పి.బాల, ఈఓపీఆర్డీ కృష్ణారావు పాల్గొన్నారు.

పాడిరైతులకు అందుబాటులో ఉండాలి



మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ జేడీ కిశోర్

ఆమదాలవలస: వేసవిలో పశువులకు వచ్చేవ్యాధులను ఎప్పటికప్పుడు పాడిరైతులకు తెలియజేస్తూ.. గ్రామాల్లో పశువైద్యశాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.కిశోర్ సూచించారు. ఆమదాలవలస పట్టణంలో గల పశుసంవర్ధక శాఖ ఏడీ కార్యాలయంలో నాలుగు మండలాల అధికారులతో మంగళవారం సమీక్షించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు పాడిరైతులకు అందించడంలో సిబ్బంది జాగ్రత్త వహించాలన్నారు. సచివాలయ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. పశుసంవర్ధకశాఖ డీడీ ఎం.జగన్నాథం, ఏడీలు డాక్టర్ సీహెచ్ సుబ్రహ్మణ్యం, ఆర్.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

ఎల్.ఎన్.పేట: ఎమ్మార్పీ ధరలకే సరుకులను విక్రయించాలని జిల్లా తూనికలు, కొలతల శాఖాధికారి రాజారమేష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం తూనికలు చేపట్టే కాటాలకు రాజారమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది సీళ్లు వేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతీఏడాది కాటాలకు సీళ్లు వేయించుకోవాలని వ్యాపారులకు సూచించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

సరుబుజ్జిలి: పురుషోత్తపురం త్రినాథస్వామివారి ఆలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు ఆరవెల్లి భాస్కర శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి సహస్రనామార్చనలు, కుంకుమపూజలు చేశారు. స్వామివారి ఉత్సవమూర్తులను తిరువీధి నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

ఉత్సవాలకు సహకరించాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ కామేశ్వరరావు

పాతపట్నం: పాతపట్నం గ్రామ దేవత నీలమణిదుర్గ అమ్మవారి ఉత్సవాలు మే 21 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నామని, వాటికి సంబంధించి ఉత్సవ కమిటీలు సహకారంతో అందరం కలిసి పని చేయాలని ఎస్‌ఐ టి.కామేశ్వరరావు అన్నారు. బ్రాహ్మణవీధి కూడలిలో ఉన్న కేఎస్‌ఎం ప్లాజాలో అమ్మవారి ఉత్సవాలపై గ్రామ పెద్దలతో మంగళవారం పోలీసులు సమావేశం నిర్వహించారు. శానిటేషన్, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, అంబులెన్స్ సేవలపై చర్చించారు. ప్రధాన కమిటీకి అనుబంధంగా అన్ని కమిటీలు పనిచేయాలన్నారు. ఎస్‌ఐ మాట్లాడుతూ కమిటీలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ.. ప్రజలు, భక్తులకు అందుబాటులో ఉండాలన్నారు. తొమ్మిది రోజులపాటు పోలీసులు అందుబాటులో ఉంటూ ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తారన్నారు. వీధుల్లో యువకుల సహకారంతో కమిటీలు వేసి, ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామన్నారు. ప్రధాన రహదారిపై పశువులు, పందులు తిరగకుండా చూడాలన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

పాతపట్నం: ఈ నెల 26న మండలంలోని ప్రహరాజపాలెంలోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్‌ఈబీ) ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను వేలం వేయనున్నారు. ఈ మేరకు ఎస్‌ఈబీ సీఐ వై.లక్ష్మునాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఉదయం 9 గంటలకుఆధార్ జిరాక్సుతోపాటు రూ.1000 ముందస్తుగా చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. ఎస్‌ఈబీ స్టేషన్ వద్ద వేలం వేయనున్నట్లు తెలిపారు.

గరిష్ట వేతనం పొందండి



నరసన్నపేట: వేతనదారులతో మాట్లాడుతున్న పీడీ చిట్టిరాజు

నరసన్నపేట: వేతనదారులు అందరూ సమయపాలన పాటించాలని కొలతల ప్రకారం పనిచేసి గరిష్ట వేతనం పొందాలని డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు అన్నారు. మండలంలోని దేవాది వద్ద మబగాం చానల్‌లో ఉపాధి పనులను మంగళవారం పరిశీలించారు. రోజుకు 7 గంటలు పనిచేయాలని, కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు రూ.270 వేతనం వస్తుందన్నారు. రోజుకు రూ.200 వస్తుందని వేతనదారులు చెప్పగా.. మరింత బాగా పనిచేస్తే పూర్తి వేతనం వస్తుందని పీడీ అన్నారు. పనులు బాగా చేయించాలని ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లుకు ఆదేశించారు. ఏపీఓ యుగంధర్, మండల ఇంజినీర్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

పనులు సక్రమంగా చేయాలి..

సరుబుజ్జిలి: ఉపాధి పనులు రెండుపూటలా చేయాలని ఎంపీడీఓ పీవీ మురళీమోహన్‌కుమార్ తెలిపారు. షళంత్రి చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి పనులు పరిశీలించారు. మస్తర్లు ఎన్ఎంఎస్ యాప్ ద్వారా మాత్రమే పంపించాలని సూచించారు. వేతనదారుల ఫొటోలు పనిచేసే ప్రదేశం నుంచే అప్‌లోడ్ చేయాలని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం



సారవకోట: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న నోడల్ అధికారి లక్ష్మీతులసి



నరసన్నపేట: రోగులకు తనిఖీలు చేసి సూచనలిస్తున్న వైద్యాధికారి శిరీష

సారవకోట: మారుమూల ప్రాంతాలకు ఫ్యామిలీ డాక్టర్ విధానంతో మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యమని ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్ లక్ష్మీతులసి అన్నారు. బుడితి గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 108 వాహనం ద్వారా మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైద్యులు వాన దేవిక, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్ కుమార్, హెచ్ఏ రామారావు, 108 సిబ్బంది ఉన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సేవలను వినియోగించుకోండి

నరసన్నపేట: మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్యామిలీ డాక్టర్ సేవలను సచివాలయ పరిధిల్లో అందిస్తున్నామని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని మాకివలస వైద్యాధికారి శిరీష అన్నారు. నరసన్నపేటలోని నాయుడు వీధిలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ సేవలను నిర్వహించారు. ప్రతీ నెలలో సచివాలయానికి రెండు సార్లు వస్తామని, రోగులు వినియోగించుకోవాలని కోరారు. వార్డు సభ్యుడు బీఎల్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్‌కు అనుమతించొద్దు

పొందూరు: పొందూరు పంచాయతీ పరిధిలో ప్రభుత్వ స్థలంలో ఉన్న సోషల్ క్లబ్ స్థలాన్ని కొంతమంది తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దీని రిజిస్ట్రేషన్‌ను అనుమతించవద్దని సబ్‌రిజిస్ట్రార్ కనకరత్నాన్ని సోషల్ క్లబ్ ప్రతినిధులతో కలిసి సర్పంచ్ రేగిడి లక్ష్మి కోరారు. ఈ మేరకు మంగళవారం వినతిపత్రాన్ని అందించారు. ప్రభుత్వ రికార్డుల్లో పోరంబోకు స్థలంగా నమోదై ఉందన్నారు. సంబంధిత స్థలానికి సంబంధించిన ఆధారాలను రిజిస్ట్రార్‌కు సోషల్ క్లబ్ ప్రతినిధులు గాడు నాగరాజు, అనకాపల్లి గోవింద, హెచ్.సూరిబాబు, తదితరులు అందజేశారు.

జగనన్నే మా భవిష్యత్

హిరమండలం: వాడవాడలా నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేషస్పందన లభిస్తోంది. జై..జగన్..జయహో.. వైఎస్సార్‌సీపీ నినాదాలతో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. మండలంలోని తుంగతంపర, గొట్టలక్ష్మీపురం, లోకొండ, గొడియపాడు గ్రామాల్లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. గతంలోని టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్ పాలనలో ఉన్న స్పష్టమైన తేడాలను గమనించాలని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తున్న జగనన్న సర్కార్‌ను వచ్చే ఎన్నికల్లోనూ ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, పార్టీ నాయకులు నర్సింహమూర్తి, సింహాచలం, జ్యోతి, చిరంజీవి, ఎం.శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



హిరమండలం: గొట్టలక్ష్మీపురంలో గొర్రెల కాపరికి సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఆమదాలవలస రూరల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు అన్నారు. మండలంలో చీమలవలస గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించి, జగనన్న స్టిక్కర్లను అతికించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సారవకోట: మండలంలోని పలు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బుడితి, బద్రి తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు, గృహ సారథులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించారు.



ఆమదాలవలస రూరల్: కరపత్రాలు అందజేస్తున్న గురుగుబెల్లి శ్రీనివాసరావు



సారవకోట: బద్రిలో కరపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు